## కార్మిక చట్టాలు అమలు చేయాలి

హిమాయత్‌నగర్,మార్చి 9 : కార్మిక చట్టాలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం పిలుపు నిచ్చారు. కేంద్ర ప్ర భుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలన్నారు. శనివారం హిమాయత్ నగర్‌లోని ఎస్.ఎన్.రెడ్డి భవన్‌లో ఏ ర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లాభాలు తెచ్చిపెడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ అదానీ, అంబానీలతో పాటు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించడం అన్యాయమన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## నేడు భారత్ జోడో న్యాయ మారథాన్..

జూబ్లీహిల్స్, మార్చి9 : యూసుఫ్‌గూడలో నేడు భారత్ జోడో న్యాయ మారథాన్‌ను నిర్వహించనున్నారు. టీపీవైసీ స్పోర్ట్స్ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6 గంటలకు కృష్ణకాంత్ పార్కు నుంచి కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం వరకు ఈ రన్ నిర్వహించనున్నారు. మారథాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించనుండగా నగర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొననున్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

కాచిగూడ, మార్చి 9: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్‌బజార్, కుద్బిగూడ బస్తీలలో శనివారం పాదయాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, ఆర్. సంతోష్, భీంరాజ్, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళా దినోత్సవం సందర్భంగా పాల్గొన్న సీఐ రాజు, కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్‌పేట్/బొల్లారం, మార్చి 9 : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, సామాజిక వివక్షలను ఎదిరించి తమ ధైర్యం, సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని గాంధీనగర్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ డి.రాజు అన్నారు. బన్సీలాల్‌పేట్, చాచా నెహ్రూనగర్‌లోని రెయిన్‌బో హోమ్స్ ఆధ్వర్యంలో 'డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ కేర్ లెర్నింగ్ సెంటర్'లో శనివారం అంతర్జాతీయ మహిళా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటిని సమర్థవంతంగా నడిపే మహిళలు దేశానికి సారథ్యం వహించే స్థాయికి చేరుకున్నారన్నారు. కార్పొరేటర్ కే.హేమలత మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ రోజుల్లో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. రెయిన్‌బో హోమ్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ బస్తీలలో నివసించే బాలికలకు ఆశ్రయం కల్పించడం, ట్యూషన్ చెప్పడం, ఉపాధి నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం లాంటి కార్యక్రమాలను తాము చేపట్టామన్నారు. అనంతరం పలువురు మహిళలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీపీసీ స్వచ్ఛంద ప్రతినిధి అంబిక, రెయిన్‌బో హోమ్స్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీలత, నగర కోఆర్డినేటర్ వి.క్రాంతికిరణ్, కమ్యూనిటీ కేర్ కోఆర్డినేటర్లు పర్వతాలు, రాజు, సుధాకర్, నాగభూషణం, కళావతి, సంధ్య, టీచర్లు వెంకటలక్ష్మి, భారతి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బి.శ్రీలక్ష్మి, మాధవి, నాయకులు కే.లక్ష్మీపతి, విజయ్‌పాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి నిలయంలో..

బొల్లారం రాష్ట్రపతి నిలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిలటరీ దవాఖాన కమాండెంట్, బ్రిగేడియర్ నికత్ జహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ.. వజ్రంలా వెలిగిపోవాలని సూచించారు.అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తులలో ఫ్యాషన్ వాక్,సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నిలయం అధికారిణి రజినీ ప్రియ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బ్రిగేడియర్ నికత్ జహన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నిలయం అధికారిణి రజినీ ప్రియ

# క్రీడల్లో కూడా రాణించాలి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



క్రికెట్ పోటీలను ప్రారంభించిన అనంతరం బ్యాటింగ్ చేస్తున్న తలసాని శ్రీనివాస్

బేగంపేట్, మార్చి 9: క్రీడా పోటీలు నిర్వహించడం వలన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో దోహద పడుతుందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని ఓల్డ్ గ్యాస్‌మండిలో శ్రీగణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. తలసాని శ్రీనివాస్‌యాదవ్ క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని క్రీడాకారులకు ఆయన పిలుపునిచ్చారు.

ఈ పోటీలలో 16 టీంలు పాల్గొంటున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నిర్వాహకులు వినాయక్, వినోద్ సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# రుణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకర్స్, పాల్గొన్న యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట కిషన్ రావు

జూబ్లీహిల్స్, మార్చి 9 : జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నామని.. పొదుపు సంఘాల మహిళలు యూసీడీ ఆధ్వర్యంలో అందిస్తున్న రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట కిషన్ రావు పేర్కొన్నారు. మహిళా దినోత్సవం నేపథ్యంలో యూసుఫ్‌గూడ సర్కిల్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి కొత్త రుణాల మంజూరు, పాత రుణాల రికవరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. పొదుపు సంఘాల మహిళలు వ్యాపారాభివృద్ధికి రుణాలు తిరిగి చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలన్నారు. మహిళలు ఒకరి మీద ఆధారపడకుండా స్వయంఉపాధి కోసం రుణాలు ఇస్తున్నామన్నారు. ఆయా గ్రూపుల సభ్యులు వాటిని సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాస రావు, సురేశ్, రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధురానగర్ బస్తీ ఎన్నికలు జరిగే వరకు అధ్యక్షుడిగా ఆనంద్

### కొత్త కమిటీ చెల్లదని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి ప్రకటన



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిసిన మధురానగర్ బస్తీ నాయకులు

బంజారాహిల్స్,మార్చి 9: బోరబండ డివిజన్ పరిధిలోని మధురా నగర్ బస్తీ కమిటీకి ఎన్నికలు జరిగే దాకా ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న ఎం.ఆనంద్‌కుమార్ కొనసాగుతారని, ఎవరికీ సమాచారం లేకుండా వేసిన కొత్త కమిటీ చెల్లదని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. శనివారం మధురానగర్ బస్తీ అధ్యక్షుడు ఆనంద్‌తో సహా పెద్దసంఖ్యలో బస్తీవాసులు ఎమ్మెల్యేను కలిశారు. స్థానిక యువకులు కొందరు కొత్త కమిటీ వే శామంటూ పత్రికల్లో ప్రకటనలు వేసుకున్నారని, బస్తీవాసులు, పెద్దలకు సంబంధం లే కుండా వేసుకున్న కమిటీ చెల్లదని వారు పేర్కొన్నారు.

కొత్త కమిటీ చెల్లదని, ప్రజల మద్దతు ఉన్న ఆనంద్ ఎన్నికలు జరిగే వరకు అధ్యక్షుడిగా కొనసాగుతారని ఎమ్మెల్యే మా గంటి స్పష్టం చేశారు.

# మసీదుల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు



బోయిగూడ మసీదు వద్ద వీధి లైట్లను అందజేస్తున్న ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్, మార్చి 9 : రంజాన్ మాసం ప్రారంభం కానుండడంతో అన్ని మసీదుల పరిసరాలలో అదనంగా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు జీహెచ్‌ఎంసీలోని వీధి దీపాల విభాగం ఆధ్వర్యంలో బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని ఐదు మసీదుల వద్ద రెండు వందల నూతన లైట్లను మంజూరు చేశామని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం బోయిగూడలోని మస్జిద్-ఏ-ఖూబా వద్ద బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, రజాక్, కరీమ్, ఆయూబ్, ముకర్రమ్ లు లైట్ల ఏర్పాట్లను పరిశీలించారు.

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే వారికి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



### సరికొత్త డిజైన్లతో..

# కళా సిల్క్ వస్త్ర ప్రదర్శన

### హబ్సిగూడ ఐఐసీటీ స్టాఫ్ క్లబ్‌లో



హబ్సిగూడలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్‌లో ఇటీవల ఏర్పాటు చేసిన కళా సిల్క్ హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్, సేల్స్ ప్రదర్శనకు వినియోగదారుల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. వివిధ రకాల వస్తువులు, సరికొత్త డిజైన్‌లతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని భారీగా కొనుగోళ్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వికాస్ జైన్ మాట్లాడుతూ... నాణ్యమైన ఉత్పత్తులను అందించి వినియోగదారుల మన్ననలను పొందడమే లక్ష్యంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నగర ప్రజలకు అన్ని రకాలైన ఫ్యాషన్ వస్త్రాలన్నింటిని ఒకే వేదికపైకి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కళాసిల్క్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. 50 స్టాల్స్‌గా ఏర్పాటు చేసిన ఈ వస్త్ర ప్రదర్శనలో చీరాల కుప్పడం పట్టు చీరలు, మంగళగిరి పట్టు శారీస్, బ్లాక్ ప్రింట్ సిల్క్ శారీస్, చేనేత వస్త్రాలతో పాటు డిజైనర్ శారీస్, ఫ్యాబ్రిక్స్, ఖాదీ దుస్తులు, పోచంపల్లి శారీస్, సల్వార్ సూట్స్‌తో పాటు కశ్మీర్ శాల్స్ కళాఖండాలు, హాండీక్రాఫ్ట్స్ జ్యువెల్లరీ, పెయింటింగ్స్, జూట్ బ్యాగ్స్, కాక్రిరితో పాటు విభిన్నమైన వస్తువులు ప్రదర్శనలో కొలువుదీరాయన్నారు. మార్చి 8న ప్రారంభమైన ఈ ఎగ్జిబిషన్ ఈ నెల31 వరకు వరకు కొనసాగుతున్నదన్నారు. ప్రతిరోజూ ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. అత్యంత నాణ్యమైన వస్తువులు అతి తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నందున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికాస్ జైన్ సూచించారు. – అడ్డగుట్ట, మార్చి 9

## సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్

అమీర్‌పేట్, మార్చి 9: ప్రజల దృష్టి మరల్చి సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరిని బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకుని వారిని తదుపరి విచారణకు సనత్‌నగర్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝార్ఖండ్‌కు చెందిన దీపక్‌కుమార్, రాజ్‌కుమార్‌లు సనత్‌నగర్‌లో నివాసముంటూ సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతూ తాము దొంగిలించిన సెల్‌ఫోన్లను మూడు నెలలకు ఒకసారి ఝార్ఖండ్‌కు తీసుకెళ్లి అక్కడ అమ్మేస్తుండేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు కొద్ది కాలంగా సెల్‌ఫోన్ దొంగలపై నిఘా పెట్టి ఇద్దరు దొంగలను పట్టుకుని సనత్‌నగర్ పోలీసులకు అప్పగించారు. అనంతరం వారి నుంచి రూ. 5 లక్షలు ఖరీదు చేసే 12 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.


# కనుల పండువగా శివ పార్వతుల కల్యాణం

### రాత్రంతా భక్తుల జాగరణ ● స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసిన కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,మార్చి 9: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి సీతాఫల్‌మండి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కోసం ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి జాగరణ చేశారు.

**కనుల పండువగా శివ పార్వతుల కల్యాణం**

సీతాఫల్‌మండి రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను సీతాఫల్‌మండి పుర వీధుల గుండా ఊరేగించారు.సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ స్వాముల వారికి పట్టు వస్త్రాలు అందజేశారు.ఆలయ చైర్మన్ నోముల ప్రకాశ్‌రావు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



శివ పార్వతుల కల్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు అందజేస్తున్న సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్‌లోని శివాలయాల్లో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు

### భక్తులకు అన్నదానం

మహా శివ రాత్రి పండుగ సందర్భంగా నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.శుక్రవారం రాత్రి జాగరణ చేసిన భక్తుల కోసం బీఆర్ఎస్ నాయకులు గడ్డం అశోక్,రాఘవేందర్(చిట్టి), టీవీ. శ్రీనులు ఈ అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు.



## నేడు ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి

సికింద్రాబాద్,మార్చి 9 :సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని బీదల బస్తీలో నేడు ఆదివారం సాయంత్రం 5గంటలకు నిర్వహించే ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ కోరారు.ఈ మేరకు శనివారం సాయంత్రం బీదల బస్తీలో ఇంటింటికీ డప్పు కొడుతూ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని చెప్పారు.ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీల అనుబంధ సంఘాలతో పాటు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు బొర్ర భిక్షపతి మాదిగ ,కొమ్ము శేఖర్ మాదిగ,నందారం సీతారాం మాదిగ,గసగంటి విజయ మాదిగ,రాజేష్ మాదిగ,డప్పు మహేష్ మాదిగ,రాజారపు ప్రవీణ్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఆస్తి పన్ను పరిష్కార వేదిక

### ఆదివారం కూడా స్వీకరణ

జూబ్లీహిల్స్, మార్చి 9 : ఆస్తి పన్ను చెల్లింపులలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి నేడు జీహెచ్‌ఎంసీ – 19 వ సర్కిల్ కార్యాలయంలో ' ఆస్తి పన్ను పరిష్కార వేదిక ' నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ తెలిపారు. బకాయి ఉన్నవారు 2022 – 23 వరకున్న ఎరియర్స్‌పై 90 శాతం మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాత బకాయిలపై 10 శాతం వడ్డీతో మార్చి 31 లోపు పూ ర్తిగా చెల్లించిన వారికి పథకం వర్తిస్తుందన్నారు. వివాదాలను మార్చిలో ప్రతి ఆదివారం నిర్వహించే ప్రత్యేక వేదికలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం 9 : 30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు యూసుఫ్‌గూడలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అసెస్మెంట్ల లోపాలతో పాటు వివాదాల పరిష్కారానికి సిబ్బం ది అందుబాటులో ఉంటారన్నారు. నెలాఖరు వరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి ఆదివారం చెల్లింపు స్వీకరణ కొనసాగుతుందని తెలిపారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
● సంజీవయ్యనగర్‌లో పవర్ బోర్ ప్రారంభం

కవాడిగూడ, మార్చి 9 : ముషీరాబాద్ నియోజక వర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని దామోదరం సంజీవయ్యనగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 6 లక్షలతో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దామోదరం సంజీవయ్యనగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దీంతో పవర్ బోర్ ఏర్పాటు చేసినట్లు తెలిపా తెలిపారు. పవర్ బోర్ విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, బస్తీలో ఒక్క లైట్, ఫ్యాన్ ఉంటేనే విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా కవాడిగూడ నుంచి వైస్రాయ్ హోటల్ వరకు రోడ్డు గుంతలు పడి ఉన్నదని, నిర్మాణ పనులను వారం రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. హుస్సేన్ సాగర్ రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, మీడియా ఇన్‌చార్జి ఎం. ప్రభాకర్, గోవింద్ రాజ్, మహేశ్‌కుమార్, మక్బూల్, జబ్బార్, వి. నర్సింగ్‌రావు, దస్తగిరి, సుదర్శన్,వెంకటయ్య పాల్గొన్నారు.



దామోదరం సంజీవయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్